www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 20, జులై 2024 పేజీలు: 04



# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







కొడకండ్ల, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-జూలై 19:

రైతు రుణమాఫీతో రైతుల కండ్లల్లో ఆనందాన్ని చూస్తున్నాను.. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి. మన ఊరు మన ఎమ్మెల్యే పల్లె బాట కార్యక్రమంలో భాగంగా నేడు కొడకండ్ల మండలం గ్రామంలో అధికారులతో కలిసి పర్యటించి ప్రజాల వద్ద నుండి దరకస్థులు స్వీకరించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి. గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి పిల్లలకు అన్ని విధాలా సౌకర్యాలు అందేలా చూడాలని కోరారు, అదేవిదంగా శిథలవస్థలో ఉన్న ఇండ్లను రోడ్లను సేడ్ కాలువలను అధికారులతో పరిశీలించి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అరా తీశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మిగతా 2లో..

---





# ఆదాయ పన్ను రీఫండ్‌కు అక్రమ మార్గాలొద్దు

- నిబంధనలు పాటించకపోతే చర్యలు
- ఐటీ అదనపు కమిషనర్ సుమిత పరమట



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ఆదాయ పన్ను రీఫండ్‌కు అక్రమ మార్గాలను అనుసరించొద్దని, సక్రమంగా పన్ను చెల్లించి దేశాభివృద్ధికి సహకరించాలని ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ సుమిత పరిమట అన్నారు. శుక్రవారం ఐడిఓసి వనపర్తి కార్యాలయంలో ఉద్యోగులకు మిగతా 2లో..

# కాంగ్రెస్ మాటిస్తే అమలు చేస్తది..

- ఆగస్టు చివరి వరకు రెండు లక్షలు రుణమాఫీ అవుతుంది



2లో..

- నాయకులు, రైతులతో కలిసి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా..









(మొదటిపేజీ తరువాయి..)

శుక్రవారం మండలంలోని రేగుల గ్రామంలో అధికారులు, నాయకులతో, కలిసి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధింత శాకాల అధికారులు, స్థానికులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- వరంగల్ వేదికగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా సీఎం రేవంత్ రెడ్డి
- రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
- మేడ్చల్ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

గడచిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు సోదరులకు 2 లక్షల వరకు ఋణమాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మరియు మన పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేంకు తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడం కోసం అవకాశం కల్పించారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి వెళ్లిపోయినా గానీ, ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీ మేరకు మన పేదల పక్షపాతి, రైతు బాంధవుడు ఎనుముల రేవంత్ రెడ్డి ఋణమాఫీ అమలు తక్షణమే చేయాలని కంకణం కట్టుకుని ఆగస్టు 15వ తేదీ లోపు ఋణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే ఉద్దేశంతో మొదటి విడతగా ఒక లక్ష రూపాయల లోపు ఋణం ఉన్న రైతు సోదరుల ఖాతాలో సుమారు 7వేల కోట్ల రూపాయలను జమ చేస్తున్నారు మిగిలిన ఋణాలను కూడా మరో 2 విడతలుగా 1,50,000/- లోపు ఒకసారి , 2 లక్షల లోపు ఆగస్టు 15వ తారీఖు లోపల పూర్తిగా అమలు చేయాలనే సంకల్పంతో ఉన్నారు మొదటి విడతగా 7 వేల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినందుకు రాష్ట్ర రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఆదాయ పన్ను రీఫండ్‌కు అక్రమ మార్గాలొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు అంశం పై ఏర్పాటు చేసిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆమె జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదాయ పన్నులో మినహాయింపులకు ప్రభుత్వం వివిధ పథకాలతో ఉద్యోగులకు అవకాశం కల్పించినా సద్విని యోగం చేసుకోవటం లేదన్నారు. చాలా మంది 500 ఉద్యోగులు పన్ను మినహాయింపు పొందేందుకు రిటర్నుల్లో తప్పుడు సమాచారం నమోదు చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో 20 శాతం, 30 శాతం రిఫండ్ తీసుకుంటుంటే, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాత్రం చాలామంది 90 నుంచి 100 శాతం రిఫండ్ చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ రేంజ్-5 పరిధిలో తప్పుడు వివరాలు సమర్పించిన రిటర్నులు 14వేలు గుర్తిస్తే అందులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 10,635 ఉన్నాయని తెలిపారు. రిపండ్ ఇప్పించి 5, 10 శాతం కమీషన్లు పొందేందుకు ఐటీ ప్రాక్టీషనర్లు తప్పుడు పత్రాలు సమర్పిస్తున్నారని, ఇలాంటివి పట్టుబడితే ఉద్యోగులే తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. ఉద్యోగులకు వచ్చే మూల వేతనం వివరాలన్నీ తమ వద్ద ఉన్నాయని, పలు వురు తమ వేతనాలను తక్కువ వేసి రిటర్న్) ఫైల్ చేస్తున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తప్ప వని పేర్కొన్నారు. బ్యాంకులు, రిజిస్ట్రేషన్ శాఖలో క్రయవిక్రయాల లావాదేవీలు, ఎలక్ట్రికల్, గృహోపక రణాలు, వాహనాల కొనుగోళ్లు, బీమా ప్రీమియం చెల్లింపులు తదితరాల వివరాలన్నీ ఎప్పటికప్పుడు తమకు అందుతూనే ఉంటాయని చెప్పారు. వారంతా తమ ఆదాయ పన్ను వివ రాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, లేక పోతే అక్రమంగా రిఫండ్ చేసిన సొమ్ముతో పాటు 1.30 వరకు వడ్డీ, 200 శాతం జరిమానా విధిస్తామని హెచ్చరించారు 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఆదాయ పన్ను శాఖకు సమర్పించిన పత్రాల్లో తప్పులు ఉంటే సవరించి మళ్లీ సమర్పించాలని సూచిం చారు. ఇందుకు వచ్చే ఏడాది మార్చి 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తప్పుడు వివరాలు సమర్పించిన చాలా మంది ఉద్యోగులను గుర్తించి నోటీసులు, ఎస్ఎంఎస్ పంపించామని చెప్పారు. ఏటా ఆదాయ పన్ను వివరాలను జులై 31వ తేదీ వరకు సమర్పించాలన్నారు. ఐటీ ప్రాక్టీ షనర్స్ నమ్మి మోసపోవద్దని, సందేహాలు ఉంటే తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ప్రభు త్వానికి సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ వర్క్ షాప్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆదాయ పన్ను శాఖ జిల్లా అధికారి మనోజ్ కుమార్, జిల్లా అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటిస్తే అమలు చేస్తుంది

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 19:**

కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే, మాటకు కట్టుబడి ఉంటుందని, అందులో భాగంగానే, లక్ష రూపాయల రుణమాఫీ చేశామని , కంటోన్మెంటు శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా బోయిన్ పల్లిలోని అంబేద్కర్ చౌరస్తాలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తో, అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో సెక్రెటరీ వెంకన్న, రైతులతో కలిసి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడు తూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను గాంధీ కుటుంబం ఎప్పటినుంచో గౌరవిస్తుందని తెలిపారు. ఆగస్టు నెల చివరి వరకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిషన్ ఏజెంట్స్ ప్రెసిడెంట్ సోమ దేవేందర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, బద్రీనాథ్ యాదవ్, ఆనంద్ బాబు, నాగినేని సరిత, నగేష్ యాదవ్, బల్వంత్ రెడ్డి, మారుతి గౌడు, అశోక్, వరదరాణి, హరికృష్ణ, రామారావు, వరప్రసాద్, ముఖేష్, క్రాంతి, మరియు తదితరులు పాల్గొన్నారు.





# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..



## నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడు దుర్గమ్మ తల్లి

### బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 18

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పట్టణంలో పూర్వకాలంలో మహా శక్తివంతమైన క్షేత్రంగా వెలసిన దుర్గ భవాని మాతను శుక్రవారం నాడుబీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ దుర్గ భవాని మాతనుదర్శించుకున్నారు నియోజకవర్గ ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించి చల్లంగా చూడాలని వేడుకున్నారు, అదేవిధంగా సంగారెడ్డి నియోజకవర్గము అభివృద్ధి చెందడానికి శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి కలిసి సంగారెడ్డి జిల్లా ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. అమ్మవారిని దర్శించిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి పులి సంఘప్ప గౌడ్ ఉన్నారు.

## నిరుపేద కుటుంబ ఆడపిల్ల సర్జరీకి ఆర్థిక సాయం అందించిన మెదక్ జిల్లా రెడ్డి సంఘం

మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి ( నేటి ఫోకస్ న్యూస్) జూలై 19 :



మెదక్ జిల్లా రెడ్డి సంఘం తరఫున రెడ్డి సంఘం నేతలు శుక్రవారం రష్ హాస్పిటల్ కి వెళ్లి నిరుపేద ఇంటి ఆడపడుచు సర్జరీ కోసం 50 వేల రూపాయలు డాక్టర్ సుఫీకి అందజేశారు. శనివారం సాయంత్రం సర్జరీ చేస్తానని డాక్టర్ తెలియజేయగా, ఈ విషయం తెలుసుకున్న రెడ్డి సంఘ నేతలు తక్షణమే సర్జరీ కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేయడంతో కుటుంబ సభ్యులు రెడ్డి సంఘ సభ్యుల కు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, జగపతి రెడ్డి, పాపన్నపేట రెడ్డి సంఘం అధ్యక్షులు గడిల శేష శయన రెడ్డి, రామాయంపేట మండల రెడ్డి సంఘ ప్రధాన కార్యదర్శి లక్ష్మాపూర్ రాజేందర్ రెడ్డి, దామరంచ వెంకట్ రెడ్డి, హవేలీ ఘనపురం మండల రెడ్డి యూత్ జనరల్ సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి..
- వనమహోత్సవ కార్యక్రమంలో చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్..

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 18

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పచ్చని చెట్లు ప్రగతికి మెట్లఅనిహొపురపాలక సంఘం చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అన్నారు శు క్రవారం నాడు పురపాలక సంఘం కమిషనర్ ఉమా ఆధ్వర్యంలో మహొత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్థానికహొౕ మహబూబ్ బాషాదర్గా వద్ద. మొక్కలు నాటారు ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరై వారి కౌన్సిల్ సభ్యులతో కలిసి దర్గా ప్రాంగణంలో మొక్కలునాటారు. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షించుకునేందుకుహొప్రతి ఒక్కరుతమ వంతుగాహొమూడు మొక్కలు నాటి నాటిన మొక్కను



దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న చైర్ పర్సన్ శివరాజ్ పాటిల్

రక్షించిన్నప్పుడే మొక్కలు చెట్టై పర్యావరణను కాపాడుతుందన్నారు. ఎక్కడ చెట్లు ఉంటే అక్కడ సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వర్షాలు కురిస్తే పంటలు బాగా పండి రైతులు ప్రజలు గా ఉంటారన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద మూడు ముక్కలు నాటి నా చిన్న మొక్కలను సంరక్షించాలని ఆమె కోరారు.హొఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత గోపాల్. కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి. వీరేశం. చింత ఆనంద్. గందిగే రాజు. మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

## నోట్ పుస్తకాలు విరాళం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 18

బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా బ్యాంక్ ఆఫ్ బరోడా సదాశివపేట శాఖ వారిహొ ఆద్వర్యంలో, నిజాంపూర్(కె) ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా నోట్ పుస్తకాలు, రాత సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్యాంక్ మేనేజర్ నంద మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు,మంచి పేరు తేవాలని కోరారు.బ్యాంక్ మరో అధికారి కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు కావలసిన సౌకర్యాలు మేము కల్పిస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగాహొనోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని,హొపాఠశాల తరపున



విద్యార్థులకు ఉచితంగానోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ నంద

బ్యాంక్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సేవలు ఇలానే కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర.మీనా, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు నవనీత,సునీత, బ్యాంక్ మేనేజర్ నందు,ఆఫీసర్ కిరణ్, మరో అధికారి నగేష్ ,సి.ఆర్.పి నగేష్,విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

నేటి ఫోకస్ న్యూస్, బోడుప్పల్:

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన బోడుప్పల్ మున్సిపాలిటీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ప్రజల శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భూక్య సుమన్ తదితరులు పాల్గొన్నారు





## శాంతి భద్రతల పరిరక్షణకు పరస్పర సహకారం

### -జిల్లా ఎస్పీని సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

శాంతి భద్రతల పరిరక్షణకు పరస్పర సహకారం అవసరమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ ను శుక్రవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో సైబర్ నేరాలు, దొంగతనాలు, హత్యలు, భూ తగాదాల వంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీకి సూచించారు. ప్రభుత్వం తరపున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం మండలానికి చెందిన సాయి చరణ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 19**

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సెగ్గం రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం సందర్శించి రామ్మూర్తి చిత్రపటానికి పుష్పాంజాలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడసానుభూతిని తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు.ఆమె వెంట బ్లాక్ అధ్యక్షులు జాటోత్ ఆమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, నియోజకవర్గ సీనియర్ నాయకులు పెద్దగాని సోమయ్య,మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధకర్,మెరుగు మల్లేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావుల కిషన్ రెడ్డి తదితరులు, ఉన్నారు...



# ఉచిత మెడికల్ క్యాంపులు అభినందనీయం

**కార్పొరేట్ హాస్పిటల్ వారు కూడా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలి**

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్ పిలుపు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై19:**

న్యూ బోయినపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత బాలుర పాఠశాలలో, అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ హాజరై వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... పేద విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు, కార్పొరేట్ హాస్పిటల్స్ ముందుకు రావాలని కోరారు. అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ఈ వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం. చాముండేశ్వరి, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం. ప్రేమలత, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు షెడ్రెక్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు హరినాథ్ రావు, ఉపాధ్యాయులు ఆరతి, ఫిరోజ్ బేగం, అనిత, రయీశ బేగం, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి, సిరాజ్, రామారావు, క్రాంతి, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనులు చేయడానికి కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నా శంకుస్థాపనకు కరువైంది



**60 లక్షల సిసి రోడ్డు పనులకు శిలాఫలకాలు పూర్తయ్యాయి**

**ఇద్దరు వ్యక్తుల మధ్య ఆగిపోయిన శంకుస్థాపన**

**బోనాల వరకు సిసి రోడ్డు పనులు పూర్తి చెయ్యాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 19:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో 60 లక్షల వ్యాయంతో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను ప్రారంభించకపోవడం శోచనీయమని, స్థానిక ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే 2022లో అప్పటి బోర్డు మాజీ సభ్యుడు కీర్తిశేషులు ప్రభాకర్ మూడవ వార్డులో సీసీ రోడ్డు పనుల కోసం బోర్డు సీఈఓ దృష్టికి తీసుకువెళ్లగా, ఎన్నికల్లో కోడ్ అని, వివిధ కారణాల వల్ల సాంక్షన్ కాలేదు. అతని కుమారుడు సాయికిరణ్ కంటోన్మెంట్ బోర్డు అధికారుల చుట్టూ తిరిగి, వర్క్ ఆర్డర్లు చేయించారు. వర్క్ ఆర్డర్ తో కాంట్రాక్టర్లు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, శంకుస్థాపనకు కరువైపోయిందని, స్థానిక ప్రజలు తెలిపారు. చివరకు ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు సివిల్ నామినేటెడ్ మెంబర్ బీజేపీ నాయకుడు రామకృష్ణ ఇద్దరి వలన సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులు ఆగిపోవడం సమంజసం కాదని, వచ్చే బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని ఇద్దరు కలిసి పనులు ప్రారంభించాలని, సాయికిరణ్ తో పాటు స్థానిక ప్రజలు కోరారు.

# వంద ఫీట్ల సిసి రోడ్ వేయాలి

**గత 11 సంవత్సరాలుగా ప్రతి అమావాస్యకు నిత్య అన్నదానం**

**సిసి రోడ్డు లేక వేలాది మంది భక్తులకు ఇబ్బంది కలుగుతుంది**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 19:**

గత 11 సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లి చిన్న తోకటలోని, శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం దగ్గర వేలాది మందికి అన్నదానం కార్యక్రమం చేస్తున్నామని, ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి మాట్లాడుతూ... వర్షా కాలం ఉన్నందున గుడికి వచ్చే భక్తులకు, అన్న దానం జరిగేటప్పుడు వచ్చే భక్తులకు రోడ్డుపై గుంతల మాయంతో భక్తులకు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, దేవాలయం ముందు 100 ఫీట్ల వరకు సిసి రోడ్డు వేయించాలని జాజుల క్రాంతి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కు విన్నవించారు. బోనాల పండుగ వరకు శ్రీ కట్ట మైసమ్మ ఆలయం ముందు సిసి రోడ్డు వెయ్యాలని, అన్న దానంకు వచ్చే భక్తులతో పాటు, దాతలు చెబుతూ ఉంటారు. మరి బోనాల పండుగ వరకు కట్ట మైసమ్మ ఆలయం ముందు సిసి రోడ్డు పడుతుందా ? లేదా అని స్థానిక ప్రజలు అయోమయం యంలో ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తక్షణమే స్పందించి, శ్రీ కట్ట మైసమ్మ ఆలయం ముందు వంద ఫీట్ల వరకు సిసి రోడ్డు వేయాలని, ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి విజ్ఞప్తి చేశారు.



# మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి

**- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**మాడ్గులపల్లి / జూలై (నేటి ఫోకస్ న్యూస్)**

మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా నల్లగొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ మూడు నియోజకవర్గాల గ్రామాలను కలుపుకుని మాడ్గులపల్లి మండలం ఏర్పడింది. మండలం ఏర్పడి ఇప్పటికి 8 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించకపోవడం బాధాకరం అన్నారు. మూడు నియోజకవర్గాలు కలిగి ఉన్నా అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యార్థుల వసతి గృహం తదితర కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా మిర్యాలగూడ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే లు మరియు నల్లగొండ ఎమ్మెల్యే, మంత్రి ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు మండల కేంద్రం పై ప్రత్యేక చొరవ తీసుకుని మండల కేంద్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని సూచించారు. అదే విధంగా మండలంలోని గ్రామాల్లో ఉన్నటువంటి స్థానిక సమస్యలు విద్యుత్, తాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించి అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఐకేపీ ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించారు. అలా చేయడం వల్ల చాలా మంది రైతులకు బోనస్ అందే అవకాశం ఉండదు కాబట్టి అలా కాకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి రైతులు పండించిన ప్రతి ధాన్యం రకానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని కోరారు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన కొందరు రైతులు రైల్వే కోదూరు నుండి ప్రభుత్వ అధికారులు సూచించిన నర్సరీల నుంచి 180 రూపాయలకు ఒక బత్తాయి మొక్కలను కొనుగోలు చేసి తెచ్చుకున్నారు. అవి పూర్తిగా నాసిరకం మొక్కలు కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారికి ప్రభుత్వం ఉచితంగా బత్తాయి మొక్కలను అందించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మరియు మండల కమిటీ సభ్యులు బొమ్మకంటి అంజయ్య, పతాని శ్రీను, తంగెళ్ల నాగమణి, జూకూరి నాగయ్య, ఊరుగొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.